ఈనాడు
epaper.eenadu.net

# గ్రామ, వార్డు వాలంటీర్ల ఎంపిక పూర్తి

**ఈనాడు, అమరావతి:** గ్రామీణ, పట్టణ వాలంటీర్లుగా ఎంపికైన అభ్యర్థుల వివరాలను మండలాలు, పురపాలక సంఘాల వారీగా అధికారులు శుక్రవారం ప్రకటించారు. అభ్యర్థులకు వచ్చిన మార్కులు, మహిళా అభ్యర్థులకు ప్రకటించిన రిజర్వేషన్లను పరిగణనలోకి తీసుకొని వాలంటీర్లను ఎంపిక చేశామని అధికారులు తెలిపారు. 1.25 లక్షల గ్రామ వాలంటీర్లు, 70 వేల వార్డు వాలంటీర్లను ఎంపిక చేస్తూ మండల పరిషత్, పురపాలక, నగరపాలక సంస్థల కార్యాలయాల్లో అభ్యర్థుల వివరాలతో జాబితాలు పెట్టారు. మిగతా వాలంటీర్ల వివరాలను నేడు వెల్లడించే అవకాశాలున్నాయని అధికారులు తెలిపారు.